VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 22 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 270

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా

ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా

ఎమ్మెల్సీ కవిత వెల్లడి




# ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దాం

తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యం గా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు– ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ–, బయో –టె–క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు– ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ–'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు.

## రోహిత్ వేముల చట్టం తీసుకురండి..



దిల్లీ: దళిత విద్యార్థులకు విద్యాసంస్థల్లో వివక్ష ఎదురవకుండా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు రేవంత్‌రెడ్డి, సుఖ్వీందర్‌సింగ్ సుక్కులకు సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఇద్దరు సీఎంలకు లేఖలు రాశారు. "మన దగ్గర కావాల్సినంత ఆహారముంది. మరోవైపు కడుపులో ఆకలి మంటలు రేగుతున్నాయి. అన్నీ ఉన్నా మనం తిండిలేకుండా నిద్రపోవాల్సిందే. అందుకు కారణం మనం అస్పృశ్యులం. కాబట్టి మనకు ఎవరూ నీళ్లు ఇవ్వరు" అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు సుదీర్ఘ ఎండ్లబండి ప్రయాణంలో ఎదురైన అనుభవాల గురించి అందులో గుర్తుచేశారు. "నేను అంటరానివాడినని నాకు తెలుసు. నాలాంటి వారంతా కొన్ని అమర్యాదలు, వివక్షలకు లోనవుతుంటారు. ఉదాహరణకు... పాఠశాలలో నా ర్యాంకు ప్రకారం నేను సహచర విద్యార్థుల మధ్య కూర్చోలేనని నాకు తెలుసు. అందుకే నాకు నేను ఒక మూలకు కూర్చున్నా" అని పాఠశాలలో తనకు ఎదురైన అనుభవాలపై అంబేడ్కర్ రాసిన మాటలనూ ఉదహరించారు. "అంబేడ్కర్ ఎదుర్కొన్న అనుభవాలన్నీ అవమానకరమైనవే. దేశంలో మరే విద్యార్థికీ అలాంటివి జరగకూడదు. కానీ, మన విద్యా వ్యవస్థల్లో ఈరోజుకూ లక్షల మంది దళిత, ఆదివాసీ, ఓబీసీ విద్యార్థులు క్రూరమైన వివక్షకు గురికావడం సిగ్గుచేటు.

ప్రతిభావంతులైన రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ, దర్శల్ సోలంకిల హత్యలు ఏమాత్రం ఆమోదయోగ్యమైనవి కావు. వీటికి గట్టిగా ముగింపు పలకాలి. ఇందుకోసం తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలు రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలి" అని రాహుల్‌గాంధీ ఆయా లేఖల్లో కోరారు.

## మజ్లిస్‌కు ప్రయోజనం చేకూర్చేందుకే పోటీకి కాంగ్రెస్, భారాస దూరం



హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో మజ్లిస్‌కు ప్రయోజనం చేకూర్చేందుకే కాంగ్రెస్, భారాసలు పోటీకి దూరంగా ఉన్నాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కార్పొరేటర్లు, నగర ముఖ్య నేతలతో ఎన్నికల వ్యూహంపై చర్చించారు. సోమవారంతో ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించిన వ్యూహం, ప్రజల్లోకి తీసుకెళ్లిన అంశాలపై సమీక్షించారు. పార్టీ అభ్యర్థి గౌతంరావు, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ముఖ్య నేతలు చింతల రామచంద్రారెడ్డి, రాంచందర్‌రావు, జీహెచ్‌ఎంసీలో భాజపా ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నిక ఏదైనా మజ్లిస్‌కు లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్, భారాసల విధానమని విమర్శించారు. మజ్లిస్‌తో కలిసి పనిచేస్తున్నవి లౌకికవాద పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. పాతబస్తీలో మతకలహాలకు బాధ్యులెవరో ప్రజలకు తెలుసన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో నగర ప్రజలు మజ్లిస్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని.. దాన్ని కాలరాస్తూ ఓటింగ్‌లో పాల్గొనకుండా కార్పొరేటర్లను భారాస బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎంల నిజ స్వరూపాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్, భారాస దూరంగా ఉండటం సరికాదని, ఓటుహక్కును

నిరాకరించడం అప్రజాస్వామికమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతంరావు, ఇతర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధి చెందాలన్నా, శాంతియుతంగా ఉండాలన్నా భాజపాకు ఓటేయాలన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత రాష్ట్రానికి నిధులు భారీగా వచ్చాయన్నారు. ని తెలిపారు. హైదరాబాద్‌లో కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతోందన్నారు.





2లో

## హిందువులను వంచించే పార్టీ కాంగ్రెస్.

సామాన్య ముస్లింల కోసమే వక్ఫ్ చట్టం.

మహమ్మద్ ఘోరీ సమయంలోనే

ఈ ప్రక్రియ మొదలు.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.

## జార్ఖండ్‌లో భారీ ఎన్ కౌంటర్



8 మంది మావోయిస్టులు మృతి

మృతుల్లో ముగ్గురు అగ్రనేతలు, ఇద్దరు మహిళలు

జార్ఖండ్: మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. జార్ఖండ్ లోని బొకారో జిల్లాలో భారీ ఎన్ కౌంటర్లో ముగ్గురు మావోయిస్టు అగ్రనేతలతో పాటు 8 మంది మృతి చెందారు. ఇందులో సెంట్రల్ కమిటీ సభ్యులు వివేక్ అలియాస్ ప్రయాగ్, అరవింద్ యాదవ్, సాహెబ్రామ్ ఉన్నట్లు పోలీస్ అధికారులు ధ్రువీ కరించారు. వివేక్ తలపై రూ.కోటి వరకు రివార్డు ఉందని తెలిపారు. 8 మంది మృతదేహాలను స్వాధీనం: జార్ఖండ్‌లోడీజీపీ అనురాగ్ గుప్తా. ఎన్కౌంటర్ అనంతరం 8 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని జార?ండ్ డీజీపీ అనురాగ్ గుప్తా చెప్పారు. మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు లాల్పానియా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ భద్రతా దళాలు, స్టేట్ పోలీస్ కోబ్రా కమాండోలు జాయింట్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురు పడగా.. ఎదురుకాల్పులు మొదలయ్యాయి. సోమవారం తెల్లవారు జామున 2:30 గంటల ప్రాంతంలో ఎన్ కౌంటర్ ప్రారంభమైందని పోలీస్ అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని గిరిదీహ్ జిల్లా సబ్ డివిజనల్ ఆఫీసర్ శ్రీకాంత్ వై విస్పూటే వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, నాలుగు ఇన్సాస్ రైఫిల్స్, ఒక పిస్టల్తో పాటు మందుగుండు సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సీఆర్పీఎఫ్ అధి కారులు వెల్లడించారు.

# భారత్ చేరుకున్న జెడి వాన్స్

## ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం



**న్యూఢిల్లీ:**భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ– అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు– సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు– ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు.

అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.



2లో

## చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

భారీగా పెరిగిన బంగారం ధరలు

లక్ష మార్కును దాటిన తులం ధర

చిన్న పిల్లల అక్రమ రవాణాపై

## సుప్రీం ఆగ్రహం

ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి

ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు



2లో

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల

సంతాపం తెలిపిన ప్రపంచనేతలు

ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



2లో

## తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక

హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.



# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం



ఖమ్మం: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు-పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.

నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ -క్రై-మ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# 23న టెన్త్ ఫలితాల విడుదల

**విజయవాడ:** పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్, లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు- ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక మొబైల్ యాప్‌లలో అందుబాటు-లో ఉంటాయని పేర్కొన్నారు.

# చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్



న్యూఢిల్లీ: బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్స్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు.
నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷-దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధి కారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహసనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబంధు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

# హిందువులను వంచించే పార్టీ కాంగ్రెస్.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 21:**

బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ అని, కాంగ్రెస్ హిందువులను వంచించే పార్టీ అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడారు. సామాన్య ముస్లింల కోసమే వక్ఫ్ చట్టం, ఇది ఓవైసీ కోసం కాదని అన్నారు. మహమ్మద్ ఘోరీ సమయంలోనే ఈ ప్రక్రియ మొదలయ్యిందని, వక్ఫ్ ఆస్తులు పేదలకు విద్యా వైద్యం కోసం వెచ్చించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో వక్ఫ్ బోర్డుకు ఓట్ల కోసం న్యాయపరమైన హక్కులు ఇచ్చారు అని ఆరోపించారు. దీంతో అనేక అక్రమాలు జరిగాయనీ, వక్ఫ్ చట్టం ఏ రకంగా అన్యాయమో ముస్లిం లీడర్లు చెప్పాలి అని ఎంపీ డిమాండ్ చేశారు. వక్ఫ్ చట్టాన్ని 1995 లో పివి నర్సింహ రావు, సోనియా గాంధీ లు భయంకరంగా మార్చారనీ అన్నారు. రైతులు సాగు భూములను వక్ఫ్ కిందకు మార్చారనీ, దానితో రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముస్లింలలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసమే చట్ట సవరణ జరిగిందని, దానిని ముస్లింలు కూడా హర్షిస్తున్నారన్నారు. వక్ఫ్ వ్యతిరేక ర్యాలీలకు అనుమతులు ఎలా ఇస్తారు అని జిల్లా అధికార యంత్రంగాన్నీ ఎంపీ అరవింద్ ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మహిళా మోర్చా నాయకురాలు స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నూమూత

న్యూఢిల్లీ: వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జ్ అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే
చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.
పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు.
జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం.

వేగుచుక్క

# మోడల్ రైల్వేస్టేషన్"గా అభివృద్ధి.





**రాజంపేట వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం.**

**ఎంపీ సురేష్ షట్కార్ వెల్లడి.**

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలి.**

**అధికారులకు షబ్బీర్ అలీ ఆదేశాలు.**

**రైల్వే అధికారులతో ఎంపీ సురేష్ షట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమీక్ష.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 21**

: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను "మోడల్ రైల్వేస్టేషన్" గా అభివృద్ధి చేయడం జరుగుతుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ వెల్లడించారు. సోమవారం అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం రైల్వే అధికారులతో ఎంపీ సురేష్ షట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ,

**ఏఆర్ఎస్ఎస్ స్కీంలో భాగంగా**

కామారెడ్డి రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్ గా నిర్మించబడుతుందన్నారు. స్థానికుల సౌకర్యం కొరకు రెస్ట్ రూమ్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల కొరకు ఆధునిక క్యాంటీన్ నిర్మాణం కూడ చేస్తున్నామని అన్నారు. ప్రయాణికులు రెండో నెంబర్ ప్లాట్ ఫారం పై ట్రైన్లు ఎక్కువ నిలుస్తున్నాయన్న కారణంగా, అధికారులకు సాధ్యమైనంత వరకు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై ట్రైన్ లు నిలపాలని అన్నారు. పాత రాజంపేట వద్ద ఒకటి, కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు నుండి ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జి కొరకు ప్రతిపాదనలు పంపించామనీ, త్వరలో అవి పూర్తవుతాయనీ అన్నారు.

**షబ్బీర్ అలీ మాట్లాడుతూ,**

రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే స్టేషన్ ప్రవేశ దారి వెడల్పు పనుల్లో 28 మీటర్లు మాత్రమే వెడల్పు చేయాలని మధ్యలో నుండి 14 మీటర్లు ఎడమవైపు 14 మీటర్లు కుడివైపు ఉన్న షాపులు మాత్రమే తొలగించాలన్నారు. షాపులు పోయిన యజమానులకు త్వరలో రైల్వే డిపార్ట్మెంట్ వారు నిర్మించే దుకాణ సముదాయాల్లో వారికి కేటాయించాలన్నారు. రైల్వే ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక చాలా అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే రైల్వే గేటు వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మూడు నుంచి ఆరు నెలల లోపు కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ టిపిఎస్ తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు.



- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 21:**

రైతు లేనిదే రాజ్యం లేదనీఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రైతు మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరావు తో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రైతులకు కావాల్సిన పరికరాలు, ఉత్పత్తులు, సీడ్, ఫర్టిలైజర్ స్టాల్స్, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు సెరికల్చర్, ఆయిల్ ఫెడ్ , అనుబంధ శాఖల స్టాల్స్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు, రైతులకు నూతన సాంకేతిక విధానాలతో, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు మహోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు.రైతు లేనిదే దేశం లేదని అలాంటి రైతన్నల పట్ల చిన్నచూపు చూడొద్దని అన్నారు. అకాల వర్షల



కారణంగా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం పసల్ బీమా యోజన కింద ఇస్తున్న నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ సూచించారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాలనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలని సూచించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 12 వేలు సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో యువ రైతులను ప్రోత్సాహించే విదంగా సబ్సిడీ సౌకర్యాలు అందించి, నూతన సాంకేతిక సేంద్రియ వ్యవసాయం అందించే విదంగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.

## మార్కెట్లోకి నియో ఆహార్ ఉత్పత్తులు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న టియోనాట్ నియోకేర్ మార్కెట్లోకి నియో ఆహార్ పేరుతో మార్కెట్లోకి సరికొత్త పోషకాహార ఉత్పత్తులను తీసుకువచ్చింది. ఈ ఉత్పత్తులను సినీ నటుడు తనికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుచికి పోషక విలువలను జత చేయటంతో పాటు ఈ తరానికి తగ్గట్టుగా ఐదు నిమిషాల్లోనే ఆహారాన్ని సిద్ధం చేయటం నియో ఆహార్ ఉత్పత్తుల ప్రత్యేకత అని అన్నారు. సాంప్రదాయ రుచులతో పాటు ఆరోగ్యకరమైన పోషక విలువలను నియో ఆహార్ ఉత్పత్తులు కలిగి ఉంటాయని టియోనాట్ నియోకేర్ ఎండీ సత్య ప్రసాద్ తెలిపారు. ఫోర్టిఫైడ్ దాల్ మిక్స్, ఫోర్టిఫైడ్ వడ మిక్స్, ఫోర్టిఫైడ్ చోలే మిక్స్ వంటి పలు రకాలైన ఉత్పత్తులు నియో ఆహార్ ద్వారా అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, మాజీ ఆర్టీఐ కమిషనర్ పి విజయ్ బాబు, మోడ్రన్ ఫుడ్ ఇండస్ట్రీస్ మాజీ సీఎండీ ఎంఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహజవాయువు ప్రతికూలం

పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.93,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.93,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.

పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.93,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.93,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.

వెండి మే కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.96,785 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.98,570బీ రూ.1,00,175 వరకు పెరిగే అవకాశం ఉంటుది. ఒకవేళ కిందకు వస్తే రూ.93,395 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.91,790బీ రూ.90,005 వరకు దిద్దుబాటు అవుతుందని అనుకోవచ్చు.

## ప్రాథమిక లోహాలు

రాగి ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.852.55 కంటే పైన చలిస్తే రూ.859.95బీ రూ.871.45 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ.833.65 కంటే కిందకు వస్తే రూ.822.15బీ రూ.814.75 వరకు దిగించవచ్చు.

సీసం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం కిందకు వస్తే రూ.175.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.174.60బీ రూ.173 వరకు దిగివచ్చే అవకాశం ఉంటుంది. రూ.178.70 కంటే పైకి వెళ్తే రూ.180.85బీ రూ.183.35 వరకు పెరుగుతుందని భావించవచ్చు.

జింక్ ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.243.45 కంటే కిందకు వస్తే రూ.239.45బీ రూ.233.85కు దిగిరావచ్చు. అదేవిధంగా రూ.252.75 కంటే ఎగువకు వెళ్తే రూ.258.35బీ రూ.262.25 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

అల్యూమినియం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.234.85 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.239.05బీ రూ.241.75 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ రూ.228.05 స్థాయిని కోల్పోయి కిందకు వస్తే.. రూ.225.05బీ రూ.221.90 వరకు దిద్దుబాటు అవుతుందని భావించవచ్చు.

## ఇంధన రంగం

ముడి చమురు మే కాంట్రాక్టు ఈవారం రూ.5,260 కంటే కిందకు వస్తే రూ.5,041బీ రూ.4,921 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.5,599 కంటే పైన కదలాడితే రూ.5,719బీ రూ.5,938 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

సహజవాయువు మే కాంట్రాక్టు ఈవారం రూ.315.15 కంటే ఎగువన ముగియకుంటే ప్రతికూల ధోరణి కొనసాగుతుందని భావించవచ్చు. అయితే రూ.279.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.266.25బీ రూ.244.65 వరకు దిగిరావచ్చు.

### వ్యవసాయ ఉత్పత్తులు

పసుపు మే కాంట్రాక్టుకు ఈవారం సానుకూల ధోరణి కొనసాగే అవకాశం ఉంది. అయితే రూ.14,646 దిగువన స్టాప్‌లాస్‌ను పరిగణించాలి. ఈ స్థాయి కంటే కిందకు వస్తే రూ.13,853బీ రూ.13,456కు దిగి వచ్చే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. పత్తి క్యాండీ మే కాంట్రాక్టు ఈవారం రూ.54,616 కంటే కిందకు వస్తే రూ.54,203బీ రూ.53,996 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.55,236 కంటే పైకి వెళ్తే రూ.55,443బీ రూ.55,856 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

# ప్రభుత్వ బ్యాంకుల షేర్లకు గిరాకీ!

**ఆర్‌బీఐ వరుస రేట్ల కోత నేపథ్యం**

**నెల రోజుల్లో 14% వరకు రాణింపు**




దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) షేర్ల వైపు మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. నెల రోజుల కాలంలో ఇవి 14 శాతం వరకు రాణించడం ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరసగా కీలక రేట్లను తగ్గించడం, సర్దుబాటు విధాన వైఖరికి మారడంతో ఈ షేర్లకు గిరాకీ పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలోని 12 సంస్థల్లో 3 సంస్థలు- బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), కెనరా బ్యాంక్‌లు రెండంకెల ప్రతిఫలాన్ని పంచాయి. ఈ మూడు బ్యాంకుల షేర్లు దాదాపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీకి తగ్గట్లుగా పనితీరును కనబర్చాయి.. ఈ సూచీ నెల రోజుల కాలంలో 13 శాతం పెరిగింది. మరోవైపు ఇదే సమయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 6%, ఇండియన్ బ్యాంక్ 7%, పీఎన్‌బీ 9%, యూనియన్ బ్యాంక్ 6 శాతం చొప్పున పెరిగాయి. ఎన్ఎస్ఈ ప్రామాణిక సూచీ అయిన నిఫ్టీ-50 ప్రదర్శనతో (3%) పోలిస్తే ఇవి మెరుగ్గానే రాణించాయి.

నెల రోజుల కాలంలో పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ (పీఎస్‌బీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐఓబీ) 32 శాతం వరకు డీలాపడ్డాయి.

ఏడాదికాలంలో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 6 శాతం నష్టపోగా... ఇదే సమయంలో నిఫ్టీ- 50 సూచీ 7 శాతం లాభాన్ని పంచింది.

గత 12 నెలల కాలంలో ఎస్‌బీఐ (6%), ఇండియన్ బ్యాంక్ (10%) షేర్లు మినహా మిగతా పీఎస్‌బీల షేర్లు నష్టాల వైపే ఉన్నాయి. 54 శాతం వరకు డీలాపడ్డాయి. అత్యధికంగా పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, ఐఓబీ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

**ఇదీ ఓ కారణమే..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధింపుల నేపథ్యంలో అంతర్జాతీయ అనిశ్చితులు నెలకొనడంతో.. దేశీయ పరిస్థితులపై ఆధారపడే రంగాల కంపెనీల షేర్లపై మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు.. కొన్ని రోజులుగా ఆ షేర్లు కనబరుస్తున్న పనితీరు ఆధారంగా అర్థం చేసుకోవచ్చు. అయితే ఎంపిక ఆధారంగానే పీఎస్‌బీ షేర్లలో కొనుగోళ్లు కనిపిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# సూచీలు మరింత ముందుకే!

**అమెరికా టారిఫ్ ఆందోళనల తగ్గుముఖం నేపథ్యం**

**నిఫ్టీకి 24,500 పాయింట్ల వద్ద నిరోధం**

**బ్యాంకింగ్, ఎఫ్ఎమ్‌సీజీ షేర్లు రాణించే అవకాశం**

**విశ్లేషకుల అంచనాలు**

అమెరికా టారిఫ్‌ల ఆందోళనల ప్రభావం తగ్గుముఖం పట్టడంతో ఈవారం కూడా మన స్టాక్ మార్కెట్‌కు లాభాలు కొనసాగొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. జనవరి- మార్చి త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీలు విడుదల చేసే ఫలితాల ప్రభావం ఆయా షేర్లపై ఉండొచ్చు. ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ కానందువల్ల యూఎస్ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండదని చెబుతున్నప్పటికీ.. జీడీపీ వృద్ధి నెమ్మదించడంపై మదుపర్లలో ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం మున్ముందు మార్కెట్ సెంటిమెంటుపై ప్రభావం చూపించవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక నిఫ్టీ 50 కీలక నిరోధ స్థాయైన 23,800ను అధిగమించినందున.. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఈ సూచీకి 24,500 పాయింట్ల వద్ద తదుపరి నిరోధాన్ని అంచనా వేస్తున్నారు. ఒకవేళ కిందకు వస్తే 23,300 పాయింట్ల వద్ద మద్దతు లభించొచ్చని చెబుతున్నారు. ఈవారంలో ఆయా రంగాల షేర్ల కదలికలపై విశ్లేషకుల అంచనాలు ఇలా..

ఐటీ రంగ షేర్లు ఈవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య కదలాడొచ్చు. ఈ రంగంలోని ప్రధాన కంపెనీల (హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎల్‌టీఐమైండ్‌ట్రీ)తో పాటు ఎంఫసిస్ లాంటి మధ్య తరహా కంపెనీలు ఆర్థిక ఫలితాలను వెల్లడించనుండటమే ఇందుకు కారణం. గతవారం వెల్లడైన ఇన్ఫోసిస్ ఆర్థిక ఫలితాల ప్రభావమూ కనిపించవచ్చు.

సిమెంటు రంగ షేర్లకు ఈవారం లాభాలు రావచ్చు. అయితే జనవరి- మార్చి త్రైమాసికానికి కంపెనీలు ఫలితాలు ప్రకటించనుండటంతో లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

ఔషధ రంగ షేర్లు స్వల్ప శ్రేణిలో కదలాడొచ్చు. ఎగుమతుల కోసం అమెరికా విపణిపై దేశీయ ఔషధ రంగం ఎక్కువగా ఆధారపడి ఉన్నందున.. ఆ దేశ టారిఫ్‌లకు సంబంధించిన పరిణామాలను మదుపర్లు గమనించే అవకాశం ఉంది.

బ్యాంకింగ్ షేర్లు సానుకూలంగానే కదలాడొచ్చు. నిఫ్టీ బ్యాంక్




సూచీ 55,000 పాయింట్లను తాకే అవకాశం ఉంది. గతవారం ఆర్థిక ఫలితాలను వెల్లడించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ షేర్లపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది.

ప్రభుత్వం మూలధన వ్యయ కేటాయింపులు పెంచిన నేపథ్యంలో భారీ యంత్రపరికరాల రంగంపై విశ్లేషకుల సానుకూల ధోరణి కొనసాగుతోంది.

అమెరికా టారిఫ్‌ల ప్రభావం నుంచి టెలికాం రంగం దూరంగా ఉండటంతో.. జనవరి- మార్చి త్రైమాసిక ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయి. భారతీ ఎయిర్‌టెల్‌కొత్త గరిష్ఠ స్థాయిని అందుకోవచ్చు.

దేశీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి నెమ్మదించడం, అంతర్జాతీయంగా గిరాకీపై అమెరికా టారిఫ్‌లు ప్రభావం చూపించొచ్చనే ఆందోళనలతో లోహ రంగ షేర్లకు లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. ఎఫ్ఎమ్‌సీజీ రంగ కంపెనీల షేర్లు ఈవారం సానుకూల ధోరణిలోనే కదలాడొచ్చు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, ఈ ఏడాది సాధారణానికి మించి వర్షపాతం నమోదు కావచ్చనే అంచనాలు ఉపకరించొచ్చు. అమెరికా టారిఫ్‌ల నుంచి కొంత ఊరట లభించొచ్చనే అంచనాల నేపథ్యంలో వాహన రంగ షేర్లు ఈవారం రాణించే అవకాశం ఉంది. చమురు రంగ కంపెనీల షేర్లకు ఈ వారం లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

## టియు పరిధిలో డిగ్రీ పరీక్షలు వాయిదా.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఏప్రిల్ 21:**

తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని ఈనెల 28 వ తేదీ నుండి జరగాల్సిన డిగ్రీ రెగ్యులర్ రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ మరియు బ్యాక్ లాగ్ ఒకటవ, మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

## వాహన ఎగుమతులు 53 లక్షలు: సియామ్

దిల్లీ: మన దేశం నుంచి వాహన ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 19 శాతం పెరిగి 53 లక్షలకు చేరాయని పరిశ్రమ సమాఖ్య సియామ్ వెల్లడించింది. ప్రయాణికుల వాహనాలు, ద్విచక్ర వాహనాలు, వాణిజ్య వాహనాలకు విదేశీ విపణుల్లో గిరాకీ బలంగా ఉండటంతోనే ఎగుమతులు పెరిగాయని పేర్కొంది. 2023-24లో 45,00,494 వాహనాలను మన దేశం నుంచి ఎగుమతి చేయగా, 2024-25లో 53,63,089కు పెరిగాయని వివరించింది.

ప్రయాణికుల వాహనాల ఎగుమతులు 6,72,105 నుంచి 15 శాతం పెరిగి 7,70,364కు చేరాయి.

యుటిలిటీ వాహనాల డిస్పాచ్‌లు 2,34,720 నుంచి 54 శాతం వృద్ధితో 3,62,160కు చేరాయి.

ద్విచక్ర వాహన ఎగుమతులు 34,58,416 నుంచి 21 శాతం పెరిగి 41,98,403కు చేరాయి.

త్రిచక్ర వాహన ఎగుమతులు 2 శాతం పెరిగి 3.1 లక్షలకు చేరాయి.

# రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం.

- సేంద్రియ, ఆధునిక వ్యవసాయం కోసం కృషి.
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- అట్టహాసంగా ప్రారంభమైన రైతు మహోత్సవం.
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావు,
- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం.
- భాగస్వాములైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 21**

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం అని, సేంద్రియ, ఆధునిక వ్యవసాయం కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి 23 వరకు కొనసాగనున్న రైతు మహోత్సవం కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యింది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు మహోత్సవాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి మంత్రితో కలిసి హెలికాప్టర్ లో విచ్చేసిన సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తదితరులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ అధికారులు భవాని శ్రీ, గోపి, వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం తోపాటు, ఆధునిక సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెళుకువలను అందించడానికి రైతు మహోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరి కోరిక మేరకు నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. బోర్డును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చి పసుపు రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు, పసుపు ఆధారిత పరిశ్రమలు, ఉత్పత్తులకు కూడా కేంద్రం చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా కోరుతామని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలే పరమావధిగా పంట రుణాల మాఫీ కింద రైతుల ఖాతాలలో 33 వేల కోట్ల రూపాయలను జమ చేశామని అన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులను కూడా రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతాంగానికి నష్ట పరిహారం సైతం అందించే ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రైతుల నుండి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పెద్ద ఎత్తున వరి ధాన్యం కొనుగోలు చేస్తూ, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుపుతున్నామని అన్నారు. తెలంగాణాలో ఉన్నది రైతు ప్రభుత్వమని, రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రకృతి పరంగా, క్రిమికీటకాలు రూపంలో పంటల సాగుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని, అయినా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోకుండా వారికి అన్ని విధాలా అండగా నిలువాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని వెల్లడించారు. ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించి లాభం పొందుతున్నారు, ఆధునిక సాగు, కొత్త పంటల పై రైతులకు మూడు రోజుల ఈ మహోత్సవంలో శాస్త్రవేత్తలు, నిపుణులు అవగాహన కల్పిస్తారని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యంత లాభదాయకమైన పంట పామాయిల్ అని, దీనిని జంతువులు , చీడ పురుగులు నష్టం చేయవని, అందువల్ల పామాయిల్ పంటను రైతులు సాగు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. కాగా, వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ లను మళ్లీ పునరుద్ధరిస్తూ, నిజామాబాద్ జిల్లాకు వీటి మంజూరీలో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.



**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,**

రైతులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచే ఈ తరహా సదస్సులను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో పూడికతీత పనుల కోసం ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని, పూడిక తొలగింపు ద్వారా లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీటి%ౌ %వసతి సమకూరుస్తామని ప్రకటించారు. కాళేశ్వరం 20, 21, 22 ప్యాకేజీల పెండింగ్ పనులతో పాటు గుత్ప ఎత్తిపోతల పథకం మిగులు పనుల పూర్తికి అవసరమైన నిధులను కేటాయించి పనులను పూర్తి చేయిస్తామని అన్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవసరమైన చోట విరివిగా చెక్ డ్యామ్ లు నిర్మించేలా చూస్తామని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగానికి లక్షా 81 వేల కోట్ల రూపాయలను వెచ్చించినప్పటికీ, సాగు రంగానికి ఒనగూరిన ప్రయోజనం శూన్యంగా మారిందని ఆక్షేపించారు. అనాలోచిత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి లక్షా 25 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని, ఉమ్మడి జిల్లాలో ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీల పనులను కూడా పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక, కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీటిని కూడా వినియోగించకుండానే రాష్ట్రంలో ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా దేశంలోనే అత్యధికంగా వరి పంటను పండించి సరికొత్త రికార్డును సృష్టించామని హర్షం వెలిబుచ్చారు. గత ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకుని 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట తెలంగాణాలో ఉత్పత్తి అయ్యిందని, దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో ఇంత పెద్ద ఎత్తున వరి సాగు కాలేదని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వపరంగా కొనుగోలు చేస్తూ, వారికి పూర్తిస్థాయి మద్దతు ధర అందిస్తున్నామని, సన్నాలు అదనంగా క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. పంట విక్రయించిన రెండు రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని, కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని, ఎక్కడైనా గన్నీ బ్యాగులు సమకూర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి, రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ చేస్తున్నామని తెలిపారు. కాగా, దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలోని 84 శాతం జనాభాగా ఉన్న సామాన్య, పేద కుటుంబాలకు కూడా తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులుగా ఎంపిక చేసిన రైతులకు సబ్సిడీతో కూడిన ఆధునిక వ్యవసాయ యంత్ర, పరికరాలు పంపిణీ చేశారు.



# ఉద్యోగ భద్రత కల్పించండి.

**టీయూ సౌత్ క్యాంపస్ కాంట్రాక్ట్ అధ్యాపకుల డిమాండ్.**

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి.**

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, ఏప్రిల్ 21:**



అనేక ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీయూ సౌత్ క్యాంపస్ కాంట్రాక్ట్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి సోమవారం ప్రాంగణాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణ కాంట్రాక్ట్ అద్యాపకులు ఆయనకు వినతి పత్రం అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాల రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ నాయకులు డా. నారాయణ గుప్తా, డా.యాలాద్రి, డాక్టర్ సునీత మాట్లాడుతూ, రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 1100 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని, విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తున్నారనీ అన్నారు. ఒకవైపు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్య నందిస్తూ, అంతేకాకుండా అన్ని విశ్వవిద్యాలయాల్లో పరిపాలన బాధ్యతలను సైతం నిర్వర్తిస్తున్నారనీ పేర్కొన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాత నోటిఫికేషన్ కు వెళ్లాలన్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి మరియు విద్యాశాఖ మాత్యులు రేవంత్ రెడ్డి కి విన్నవించాలని కోరడం జరిగింది. ఏళ్ళ తరబడి విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయడానికి సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నట్లయితే, మొదటగా బేసిక్ డీఏ, హెచ్ఆర్ఏ, 3% ఇంక్రిమెంట్ తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించండి అని కోరారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు ఇప్పటికే వివిధ రాష్ట్రాలైనా కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, మణిపూర్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికే యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, కాంట్రాక్ట్ సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉందని తొందరలో సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, శ్రీకాంత్, డాక్టర్ నిరంజన్, దిలీప్, డాక్టర్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

# సముద్రం నుంచి ఆకాశం" వరకు ఉద్యోగ అవకాశాలు.



**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, ఏప్రిల్ 21:**

**విద్యార్థులు తమ నైపుణ్యంతో అంది పుచ్చుకోవాలి.**

**గ్రామీణ ప్రాంతం విద్యార్థులకు పట్టుదల ఎక్కువ.**

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి.**

"సముద్రం నుంచి ఆకాశం" వరకు ఉద్యోగ అవకాశాలున్నాయని,విద్యార్థులు తమ నైపుణ్యంతో వాటిని అంది పుచ్చుకోవాలనీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. పట్టణ ప్రాంత విద్యార్థుల కంటే గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులకు పట్టుదల,చురుకుదనం ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆయన తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ను సందర్శించిన సందర్భంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని, ప్రేరణ కలిగిస్తూ మాట్లాడారు. విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ సమస్యలను దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారం కోసం ఇటు వీసీ తోనూ అటు ప్రభుత్వంతోనూ మాట్లాడి పరిష్కరిస్తాననీ అన్నారు. మహిళా వసతి గృహాన్ని సందర్శించి బాలికలతో కలిసి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని అన్నారు. విద్యార్థులు యూనివర్సిటీలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేయబడిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులే ఇక్కడ చదువుకుంటారని కాబట్టి పట్టుదలతో చదివి గొప్ప స్థానాలు పొందాలని అన్నారు. పట్టణ ప్రాంత విద్యార్థుల కంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టుదల ఎక్కువ అని అన్నారు. అదే పట్టుదలతో తాము ఎదుగుతూ సమాజంలో మార్పుకు కృషి చేయాలని తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్, హాస్టల్ వార్డెన్లు డా. యాలాద్రి, డా.సునీత, అధ్యాపకులు డా.మోహన్ బాబు, డా.సబిత, డా.హరిత, డా.లలిత, డా.అంజయ్య, డా.నారాయణ, డా.రమాదేవి, డా. నర్సయ్య, ఏపిఆర్ఓ డా. సరిత పిట్ల, డా.నిరంజన్ శర్మ , శ్రీకాంత్, దిలీప్, డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా.కిషన్, పోతన్న, మహిళా హాస్టల్ కేర్ టేకర్ హారిక, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ చిక్కిన పీఆర్ సీనియర్ అసిస్టెంట్.

**వేగుచుక్క న్యూస్:ఆర్మూర్**



డివిజన్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి చిక్కారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్మూర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ లంచం తీసుకుంటుండగా సోమవారం సాయంత్రం పట్టుకుని అరెస్టు చేశారు. ఈఈ సంతకం చేయించేందుకు గాను రూ.7500 లంచం డిమాండ్ చేయగా చివరకు బాధితుడితో బేరం కుదుర్చుకుని, లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతన్ని అరెస్టు చేసి హైదరాబాద్ లోని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చి విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు "సత్యశోధక్" విద్యార్థి.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఏప్రిల్ 21**



ఇండియా స్కూల్ గేమ్స్ బేస్ బాల్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి న్యూఢిల్లీ లోని చత్రసాల్ స్టేడియంలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి జి.సాయికిరణ్ ఎంపిక అయ్యాడు. గత సంవత్సరం నవంబర్ 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియం, నిర్మల్ జిల్లాలో జరిగిన 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్ బాల్ పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానం నిలుపుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాయికిరణ్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జి .సాయికిరణ్ ను ప్రత్యేక జ్ఞాపికతో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలలో రాణించి, రాష్ట్రజట్టు విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, విద్యార్థి తండ్రి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.